W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

10-11-2025



# ఆపరేషన్ ఫైనల్ ప్రారంభం!

- దేశంలోని అగ్రశ్రేణి మావోయిస్టులపై అమిత్ షా దిశానిర్దేశం
- హిడ్మా, గణపతి, దేబూజీ లక్ష్యంగా భద్రతా దళాల సంయుక్త దాడులు
- మార్చి 2026 నాటికి మావోయిజం అంతం
- ఉపగ్రహ నిఘా, డ్రోన్ల ఆధారిత ఆపరేషన్
- ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్రల్లో కదలికలు
- కోటి రూపాయల రివార్డుతో వేట
- మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులపై చుట్టుముట్టిన దళాలు
- అబూజ్మడ్ అడవుల్లో 'సర్జికల్ స్ట్రైక్' సిద్ధత
- భద్రతా బలగాల గట్టి ప్రణాళిక



03



# ఆర్‌ఎంపీల గుత్తాధిపత్యం

ఖమ్మం బ్యూరో, మహా

## కాసుల కమిట్ మెంట్లలో ప్రజల ప్రాణాలు!

## శస్త్ర చికిత్స గదులలో ఆర్‌ఎంపీల ప్రమాదకర పెత్తనం

## రోగి ప్రాణం కంటే లాభాల శాతమే ముఖ్యం

02

## ప్రభుత్వ వైఫల్యం.. ప్రైవేట్ ఆస్పత్రుల్లో దందా

మానవతా సేవకు నిలయంగా ఉండాల్సిన వైద్య వృత్తి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పుడు డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు వెయ్యికి పైగా ప్రైవేట్ ఆసుపత్రులలో, రోగి సేవ అనేది ద్వితీయ స్థానానికి పడిపోయి, స్థానిక వైద్యులకు (ఆర్ఎంపి) ఇచ్చే 'కమిషన్' ప్రధానాంశంగా మారింది. కోట్లాది రూపాయలు వెచ్చించి, పగలూ రాత్రి శ్రమించి వైద్య పట్టాలు పొందిన నిపుణులు నిస్సహాయంగా మిగిలిపోతున్నారు. చదువుతో సంబంధం లేని స్థానిక వైద్యులకు ఆసుపత్రులు లక్షల్లో కానుకలు, విలాసవంతమైన బహుమతులు ఇస్తూ, వారిని తమ లాభాలకు మూలాధారంగా చూస్తున్నాయి. వైద్య నైతికత పూర్తిగా చచ్చిపోయి, రోగికి అవసరమైన చికిత్స కాకుండా, ఎక్కువ శాతం లభించే చికిత్స మాత్రమే అందిస్తున్న ఈ దారుణమైన పరిస్థితి ప్రజారోగ్యానికి పెను ప్రమాదంగా మారింది.

### లక్షల కాసుల రహస్య ఒప్పందాలు

ఖమ్మం జిల్లాలోని ప్రైవేట్ వైద్యశాలలన్నీ ఇప్పుడు సేవా ధర్మాన్ని పక్కనపెట్టి, స్థానిక వైద్యుల కనుసన్నలలోనే నడుస్తున్నాయి. రోగులను ఆసుపత్రికి పంపి నందుకు, స్థానిక వైద్యులకు చికిత్స ఖర్చులో కొంత వాటా (శాతం) రహస్యంగా అందుతోంది. ఈ శాతం కల్చర్ ను పెంచడానికి, ఆసుపత్రులు వారికి విలువైన కానుకలు, ద్విచక్ర వాహనాలు, గృహోపకరణాలు, ఖరీదైన దర్శన యంత్రాలు (టీవీలు) కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లే ఉచిత పర్యటనల ఖర్చులను కూడా భరిస్తున్నాయి.



06

### ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకూ విస్తృత పోరాటాలు

- 15న చలో అచ్చంపేట
- 23న గుంజేడులో 30న బొగ్గుట్ట, డిసెంబర్ 4న చిరుమళ్ళలో సన్నాహక సభలు
- 9న ఆసీఫాబాద్ కు ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలి
- ఆదివాసి 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ వెల్లడి

ఎస్టీ జాబితా నుండి వలస లంబాడీలను తొలగించడమే లక్ష్యంగా విస్తృత ఉద్య మాలు నిర్వహించ నున్నట్లు ఆది వాసి 9 తెగల కార్యచరణ సమితి చైర్మన్ చుంచు రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివా రం ఖమ్మం బల్లేపల్లిలోని జేఏసీ కార్యాల యంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు.



మహా ఎఫెక్ట్

### కొడుకు వైద్యం కొరకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న తండ్రి

- మహా కథనంతో దాతల చేయూత
- మహా పత్రికకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

మండల పరిధి కాకర్ల గ్రామానికి చెందిన సొబ్బని సూర్యం తన కుమారుడు సొబ్బని ఎంకన్న శాస్త్ర చికిత్స కోసం తన ఆర్థిక పరిస్థితిని తెలియపరుస్తూ, దయానియ పరిస్థితిలో తన కుమారుడి వైద్య ఖర్చులకు దయాహృదయులు ఆర్థిక సహాయాన్ని అందించాలని మహా దినపత్రిక ముఖంగా వేడుకున్న విషయం మనందరికీ విధితమే. మహా పత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి అపూర్వ స్పందన లభించింది.

08

# వైద్య ధర్మానికి మరణశాసనం

## ఆర్ఎంపీల గుత్తాధిపత్యం




- వైద్య విద్యార్హత నిరుపయోగం
- కాసుల కబంధ హస్తాల్లో ప్రజల ప్రాణాలు!
- శస్త్ర చికిత్స గదులలో ఆర్ఎంపీల ప్రమాదకర పెత్తనం
- రోగి ప్రాణం కంటే లాభాల శాతమే ముఖ్యం
- ప్రభుత్వ వైఫల్యం.. అంధకారంలో ప్రజారోగ్యం

**ఖమ్మం బ్యూరో, మహా:** మానవతా సేవకు నిలయంగా ఉండాల్సిన వైద్య వృత్తి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పుడు డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు వెయ్యికి పైగా ప్రైవేట్ ఆసుపత్రులలో, రోగి సేవ అనేది ద్వితీయ స్థానానికి పడిపోయి, స్థానిక వైద్యులకు (ఆర్ఎంపి ) ఇచ్చే 'కమిషన్' ప్రధానాంశంగా మారింది. కోట్లాది రూపాయలు వెచ్చించి, పగలూ రాత్రి శ్రమించి వైద్య పట్టాలు పొందిన నిపుణులు నిస్సహాయంగా మిగిలిపోతున్నారు. చదువుతో సంబంధం లేని స్థానిక వైద్యులకు ఆసుపత్రులు లక్షల్లో కానుకలు, విలాసవంతమైన బహుమతులు ఇస్తూ, వారిని తమ లాభాలకు మూలాధారంగా చూస్తున్నాయి. వైద్య నైతికత పూర్తిగా చచ్చిపోయి, రోగికి అవసరమైన చికిత్స కాకుండా, ఎక్కువ శాతం లభించే చికిత్స మాత్రమే అందిస్తున్న ఈ దారుణమైన పరిస్థితి ప్రజారోగ్యానికి పెను ప్రమాదంగా మారింది.

### స్థానిక వైద్యులకే పెద్ద పీట.. లక్షల కాసుల రహస్య ఒప్పందాలు

ఖమ్మం జిల్లాలోని ప్రైవేట్ వైద్యశాలలన్నీ ఇప్పుడు సేవా ధర్మాన్ని పక్కనపెట్టి, స్థానిక వైద్యుల కనుసన్నలలోనే నడుస్తున్నాయి. రోగులను ఆసుపత్రికి పంపినందుకు, స్థానిక వైద్యులకు చికిత్స ఖర్చులో కొంత వాటా (శాతం) రహస్యంగా అందుతోంది. ఈ శాతం కల్చర్ ను పెంచడానికి, ఆసుపత్రులు వారికి విలువైన కానుకలు, ద్విచక్ర వాహనాలు, గృహోపకరణాలు, ఖరీదైన దర్శన యంత్రాలు (టీవీలు) కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లే ఉచిత పర్యటనల ఖర్చులను కూడా భరిస్తున్నాయి. ముఖ్యంగా, నిత్యం ఎక్కువమంది రోగులను పంపేవారికి ఏకంగా కారు బహుమతిగా ఇచ్చిన సంఘటనలు జిల్లాలో అనేకం వెలుగు చూస్తున్నాయి. ఈ లంచగొండితనం కారణంగా, స్థానిక వైద్యులు రోగిని అవసరమైన ఆసుపత్రికి కాకుండా, వారికి ఎక్కువ శాతం ఇచ్చే ఆసుపత్రికి మాత్రమే పంపి, ప్రజల ప్రాణాలను వ్యాపార వస్తువుగా మారుస్తున్నారు.

### పట్టాకు పరాభవం: నిపుణులైన వైద్యులు అణచివేతకు గురి

ఈ 'కమిషన్ రాజ్యపు' ఆధిపత్యం కారణంగా, అర్హత గల వైద్యులు తీవ్ర అవమానాన్ని ఎదుర్కొంటున్నారు. వైద్యశాల యాజమాన్యాలు, స్థానిక వైద్యులకు కోపం వస్తే రోగుల ప్రవాహం ఆగిపోతుందని భయపడి, వారి మాటకు తల వంచుతున్నాయి. దీంతో, చదువులేని స్థానిక వైద్యుడు, నిపుణుడైన వైద్యుడి ముందు "నీ వద్ద పట్టా ఉంది, కానీ రోగులను నేనే తీసుకువస్తున్నాను, నా మాటే చెల్లుతుంది" అన్న ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఈ పరిస్థితి వైద్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, వారిని మానసిక వేదనకు గురిచేస్తోంది. రోగికి సరైన చికిత్స చేయాలన్న వైద్యుడి ధర్మం, స్థానిక వైద్యుడికి ఎక్కువ లాభం కలిగించాలన్న యాజమాన్యం ఒత్తిడి ముందు ఓడిపోతోంది.

### శస్త్ర గదుల్లోకి ప్రవేశం.. అపాయంలో ప్రజల ప్రాణాలు

ఖమ్మం జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య నైతికతను పూర్తిగా గాలికొదిలేసి, స్థానిక వైద్యులకు ఏకంగా శస్త్ర చికిత్సలు (ఆపరేషన్లు) జరిగే గదులలోకి ప్రవేశం కల్పిస్తున్నాయి. అర్హత లేని స్థానిక వైద్యులు అక్కడ నిలబడి చికిత్సలో జోక్యం చేసుకోవడం, నిర్ణయాలు ప్రభావితం చేయడం జరుగుతోంది. ఇది రోగికి సంక్రమించగల అంటువ్యాధుల ప్రమాదాన్ని పెంచడంతో పాటు, వారి ప్రాణ భద్రతను తీవ్రంగా ప్రశ్నార్థకం చేస్తోంది. ఏ ఆసుపత్రి అయితే స్థానిక వైద్యులకు ఈ అధికారం ఇవ్వదో, అక్కడ రోగుల సంఖ్య తగ్గిపోతూ, ఆర్థికంగా నష్టపోతున్న దయనీయ దృశ్యం జిల్లా వ్యాప్తంగా కనిపిస్తోంది.

### ఆయురారోగ్య శాఖ వైఫల్యం..తక్షణ చర్యలు ఏవి?

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంత పెద్ద ఎత్తున ఈ 'శాతం సంస్కృతి' నడుస్తున్నా, ఆయురారోగ్య శాఖ అధికారులు, వైద్య మండలి నిస్సహాయంగా ఉండటంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ గుప్త లావాదేవీలపై ప్రత్యేక నిఘా పెట్టడంలో, ఆసుపత్రులపై విచారణ జరపడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ వైఫల్యం కారణంగానే, ప్రజారోగ్యం అనేది కేవలం వ్యాపార వస్తువుగా మారిపోయింది. ఈ దుస్థితికి తక్షణమే అడ్డుకట్ట వేయకపోతే, భవిష్యత్తులో ప్రజలు అనవసర చికిత్సలకు, అధిక ఖర్చులకు గురికాక తప్పదు. ఈ అన్యాయాన్ని అరికట్టి, వైద్య ధర్మాన్ని పునరుద్ధరించాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రభుత్వంపై ఉంది.

# ఆపరేషన్ ఫైనల్ ప్రారంభం!

- దేశంలోని అగ్రశ్రేణి మావోయిస్టులపై అమిత్ షా దిశానిర్దేశం
- హిడ్మా, గణపతి, దేబూజీ లక్ష్యంగా భద్రతా దళాల సంయుక్త దాడులు
- మార్చి 2026 నాటికి మావోయిజం అంతం
- ఉపగ్రహ నిఘా, డ్రోన్ల ఆధారిత ఆపరేషన్
- ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్రల్లో కదలికలు
- కోటి రూపాయల రివార్డుతో వేట
- మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులపై చుట్టుముట్టిన దళాలు
- అబూజ్మడ్ అడవుల్లో 'సర్జికల్ స్ట్రైక్' సిద్ధత
- భద్రతా బలగాల గట్టి ప్రణాళిక







**ఖమ్మం బ్యూరో, మహా:** దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా అంతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ ఫైనల్' పేరుతో భారీ సైనిక చర్యను ప్రారంభించింది. కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించినట్లుగా, మార్చి 2026 నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో ఈ ఆపరేషన్ వేగంగా కొనసాగుతోంది. ప్రస్తుతం దేశంలోని అత్యంత వాంటెడ్ మావోయిస్టు నాయకులు...మాడవి హిడ్మా, గణపతి, తిప్పిరి తిరుపతి అలియాస్ దేబూజీ పై కేంద్ర భద్రతా దళాలు, రాష్ట్ర పోలీసులు, కోబ్రా ఫోర్స్ సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర అడవుల్లో ఉపగ్రహ నిఘా, డ్రోన్ సాంకేతికతల సహాయంతో సవాలుతో కూడిన చర్యలు జరుగుతున్నాయిలి

## హిడ్మా...మావోయిస్టు క్షేత్ర స్థాయి మేధావి

మాడవి హిడ్మా ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా ఉన్నాడు. 2000 సంవత్సరంలో స్థాపించబడిన ఈ విభాగం మావోయిస్టుల సైనిక సామర్థ్యాలను పెంచడానికి ప్రత్యేకంగా ఏర్పడింది. హిడ్మా గత రెండు దశాబ్దాలుగా భద్రతా దళాలపై జరిగిన ప్రధాన దాడుల వెనుక ఉన్న నాయకుడిగా గుర్తించబడ్డాడు. సుక్మా జిల్లాలో 25 మంది పారామిలిటరీ సిబ్బంది మరణించిన దాడికి కూడా హిడ్మానే మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన బస్తర్ అడవుల్లో తన గెరిల్లా బలగాలతో చురుకైన కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు.

## కేంద్రం లక్ష్యం..
## మార్చి 2026లో మావోయిజం నిర్మూలన

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రూపొందించిన వ్యూహంలో ప్రధాన లక్ష్యం 2026 మార్చినాటికి దేశంలో మావోయిస్టు నెట్వర్క్‌ను పూర్తిగా కూల్చివేయడం. ఇందుకోసం మధ్య భారతదేశంలోని కీలక రాష్ట్రాలు  ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర లో సుమారు వెయ్యి మంది పారామిలిటరీ సిబ్బందితో కూడిన బెటాలియన్లు మోహరించబడ్డాయి. వీరికి సాంకేతిక సహకారంగా ఉపగ్రహ చిత్రాలు, థర్మల్ ఇమేజింగ్ పరికరాలు, డ్రోన్లు, ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలు అందించబడ్డాయి. "ఆపరేషన్ ఫైనల్" విజయవంతమైతే, ఇది స్వాతంత్ర్యానంతర చరిత్రలో అతిపెద్ద అంతర్గత భద్రతా విజయం అవుతుంది.

## డ్రోన్ నిఘా, ఉపగ్రహ మ్యాపింగ్..ఆధునిక యుద్ధ వ్యూహం

భద్రతా దళాలు ఈసారి ఎలాంటి అవకాశాన్ని వదలకుండా అత్యాధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తున్నాయి. బస్తర్ అడవుల్లో ప్రతి గ్రామాన్ని సాంకేతికంగా మ్యాప్ చేయడం, రాత్రిపూట థర్మల్ ఇమేజింగ్ ద్వారా కదలికలను గుర్తించడం, డ్రోన్ల ద్వారా ఎత్తైన చెట్ల మధ్య గుట్టుచప్పుడు కాకుండా చుట్టుముట్టడం వంటి చర్యలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట ప్రాంతం, సుక్మా, బీజాపుర్, దంతెవాడ జిల్లాల్లో పెద్ద ఎత్తున నిఘా కొనసాగుతోంది. అబూజ్మడ్ అడవులు మావోయిస్టుల అప్రకటిత రాజధానిగా పరిగణించబడుతున్నాయి. ఈ ప్రాంతంలో భూభాగం క్లిష్టంగా ఉండటం, రహస్య మార్గాలు ఎక్కువగా ఉండటం వల్ల భద్రతా దళాలకు ఇది పెద్ద సవాలుగా మారింది. కానీ ఈసారి సి ఆర్ పి ఎఫ్, డిఆర్జి, ఎస్ టి ఎఫ్  బలగాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. అత్యవసర పరిస్థితుల కోసం బీజాపుర్ జిల్లాలో ఒక హెలికాప్టర్‌ను సిద్ధంగా ఉంచారు. హిడ్మా, దేవ, ఎర్ర, కేసా నాయకత్వంలోని గెరిల్లా టీమ్ను పూర్తిగా తుడిచిపెట్టడమే ఈ ఆపరేషన్ లక్ష్యం.

## చివరి దశలోకి యుద్ధం

దేశం నలుమూలలలో మావోయిజం చరిత్రాత్మ కంగా తగ్గుముఖం పట్టిన వేళ, 'ఆపరేషన్ ఫైనల్'తో కేంద్రం ఈ అధ్యాయాన్ని శాశ్వతంగా ముగించా లనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. మావో యిస్టుల విభజన, కీలక నాయకుల వయసు పెరగడం, సాంకేతిక నిఘా పెరగడం వంటి అంశాలు ఈ ఆపరేషన్ విజయానికి అనుకూలంగా ఉన్నాయి. అమిత్ షా ఇచ్చిన స్పష్టమైన దిశానిర్దేశంతో భద్రతా దళాలు "మార్చి 2026 నాటికి మావోయిజం అంతం" అనే లక్ష్యాన్ని సాధించే దిశగా గట్టి అడుగులు వేస్తున్నాయి.

## దేబూజీ, గణపతి.. సైద్ధాంతిక నాయకత్వం వెనుక ఉన్న జంట

తిప్పిరి తిరుపతి అలియాస్ దేబూజీ, అలాగే గణపతి మావోయిస్టు ఉద్యమానికి సైద్ధాంతిక బలమైన నాయకత్వం అందించిన వారుగా గుర్తించబడ్డారు. దేబూజీ ప్రస్తుతం దక్షిణ బ్లాక్ ఆపరేషన్ల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, గణపతి సెంట్రల్ కమిటీ వ్యూహాత్మక నిర్ణయాల వెనుక ఉన్న ప్రధాన మేధావి. వీరి ఇద్దరి తలలపై మొత్తం 3.5 కోట్ల రూపాయల రివార్డు ప్రకటించబడింది. హిడ్మాతో కలిసి ఈ ముగ్గురు మావోయిస్టు ఉద్యమానికి జీవం పోస్తున్నారని భద్రతా వర్గాలు చెబుతున్నాయి.

## బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులతో నిర్వాసిత గ్రామాలను అభివృద్ధి చేయాలని వినతి



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయమై జిల్లా కలెక్టర్కు కూడా వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు భూములు కోల్పోయి, ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరమన్నారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు దుమ్ము, ధూళితో అనారోగ్యాలకు గురవుతున్నా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. సిఎస్ఆర్ నిధులను బయట ప్రాంతాలకు మళ్లించడం అన్యాయం అని, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు నిర్వాసిత గ్రామాల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు. మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు రహదారి తక్షణమే నిర్మించి దుమ్ము, ధూళి సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు చెట్టుపెల్లి నాగేశ్వరరావు, పి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల ధరలు పైపైకి!

- మధ్యవర్తుల మాయాజాలం
- ధరల ఆటలతో ప్రజలకు ఇబ్బంది
- వర్షాల ఉధృతి, కార్తీక మాసం డిమాండ్
- అందుబాటులో లేని ధరలు

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న తీవ్ర వర్షాలు, ఆకస్మిక తుఫాన్ దెబ్బతో రైతులు భారీ నష్టాలను చవిచూశారు. పంటలు ముంపుకు గురై సాగు విస్తీర్ణం తగ్గిపోవడంతో మార్కెట్లో సరఫరా క్షీణించింది. అదే సమయంలో కార్తీక మాసం రావడంతో ప్రజల్లో కూరగాయల వినియోగం పెరగడం, మార్కెట్లో ధరలను విపరీతంగా పెంచింది. ఒకవైపు రైతులు వాతావరణాన్ని ఎదుర్కొంటూ బాధపడుతుంటే, మరోవైపు వినియోగదారులు పెరిగిన ధరలతో నానా ఇబ్బందులు పడుతున్నారు.

### నిలువునా ముంచిన వర్షాలు

గత రెండు నెలలుగా ఆగకుండా కురుస్తున్న వర్షాలు, గత వారం తుఫాన్ ప్రభావం కలసి రైతులకు తీవ్ర నష్టం కలిగించాయి. మట్టిలో నీరు నిలిచి వంగ, బెండ, బీర, దోస వంటి పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. కొన్ని చోట్ల విత్తనాలు వేయలేక రైతులు చేతులు మళ్లి కూర్చున్నారు. సాధారణంగా ఈ కాలంలో సరఫరా ఎక్కువగా ఉండే మార్కెట్లో ఇప్పుడు కూరగాయలు కనిపించడం కష్టమైంది.

### పెరిగిన డిమాండ్ తగ్గిన సరఫరా

కార్తీక మాసం ప్రారంభంతోనే ఇంటింటా వంటకాలు, పూజలు ఎక్కువయ్యాయి. దీనివల్ల కూరగాయల వినియోగం పెరిగింది. అయితే



రైతులు ఉత్పత్తి చేయలేకపోవడంతో మార్కెట్లో సరుకులు తగ్గిపోయాయి. ఫలితంగా చిన్న కూరగాయలు కూడా బంగారం ధరలకు చేరాయి. వంకాయ, బీర, బెండ లాంటి సాధారణ కూరగాయలు కిలో రూ.70కి, చిక్కుడు, బీన్స్ లాంటి కూరలు రూ.100 దాటాయి.

### రైతు బజార్లలో వ్యాపారుల ఆటలు

రైతు బజార్లలో నిజమైన రైతులు తగ్గిపోగా ప్రైవేట్ వ్యాపారులు అధికంగా కనిపిస్తున్నారు. వారు మార్కెట్లో ధరలు పెంచుతూ లాభాలు ఆర్జిస్తున్నారు. కొంతమంది రైతులు గత్యంతరం లేక వారితో ఒప్పందం కుదుర్చుకుని పంటలు విక్రయిస్తున్నారు. ఫలితంగా రైతులకు తగిన లాభం రాకపోగా, వినియోగదారులు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోంది.

### అరుదౌతున్న ఆకుకూరలు

ఆకుకూరలు వర్షాలను తట్టుకోలేక నశించాయి. పాలకూర, గొంగూర, మెంతికూర, చుక్కకూర లాంటివి ఇప్పుడు మార్కెట్లో అరుదుగా కనిపిస్తున్నాయి. రూ.10కి లభించే తోటకూర కట్ట ఇప్పుడు రూ.25కి చేరింది. మంచి నాణ్యత గల ఆకుకూరలు దొరకడం కష్టమైపోయింది. చాలా మంది వినియోగదారులు ఈ మధ్యకాలంలో ఆకుకూరలు కొనడం మానేశారు.

### పెరిగిన వినియోగదారుల బాధలు

**ఇంతకుముందు వారం రోజులకు సరిపడే కూరగాయలు రూ.200లో దొరికేవి. ఇప్పుడు అదే సరుకు కోసం రూ.400%-%450 ఖర్చు అవుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాల పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. చాలా మంది మార్కెట్లో ఒకటి రెండు రకాల కూరగాయలతోనే గడిపేస్తున్నారు.**

### ప్రభుత్వం జోక్యం తప్పనిసరి

**ప్రస్తుత పరిస్థితి కొనసాగితే రైతులు, వినియోగదారులు రెండువర్గాలు కూడా ఇబ్బందులు పడతాయి. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని మార్కెట్లో ధరలను నియంత్రించాలి. రైతు బజార్లలో మధ్యవర్తుల వ్యవహారంపై పర్యవేక్షణ పెంచాలి. సరఫరా కొరత తీర్చేందుకు ఇతర జిల్లాల నుంచి కూరగాయలను తీసుకురావడం ద్వారా మార్కెట్ను స్థిరపరచాలి.**

## ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ సూచించారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఆదివారం పాల్వంచ మండలం వికలాంగుల కాలనీలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలోని బలహీన వర్గాల వారికి, దివ్యాంగులకు న్యాయ సహాయం పొందడంలో ఉన్న హక్కులు అవకాశాలపై ప్రసంగించారు.ఆర్థిక, సామాజిక లేదా ఇతర కారణాల వల్ల న్యాయ సహాయం పొందలేని వారికి ఉచితంగా సమర్థవంతంగా న్యాయ సేవలు అందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. న్యాయ సేవల అధికార సంస్థల చట్టం–1987 అమలులోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దీనిని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకుంటారని అన్నారు. ఈ ఉచిత న్యాయ సహాయ పథకాలు, లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం, పారా లీగల్ వాలంటీర్ల సేవలు, దివ్యాంగుల హక్కులు చట్టాలు వంటి అంశాలపై కాలనీవాసులకు విపులంగా వివరించారు. పేదలు ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు జె.గోపికృష్ణ, న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణ, హరి, దేవేందర్, పారా లీగల్ వాలంటీర్స్ బి.బీక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం వన సమారాధన

**దమ్మపేట, మహా:** మండల కేంద్రంలో ఆదివారం దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వన సమారాధనలో భక్తి భావంతో వాసవి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు, శివకేశవ నామస్మరణతో ఆధ్యాత్మికతను చాటారు. అనంతరం సభ్యులు వివిధ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కార్తీకమాసం ఆధ్యాత్మిక పరంగా ఎంతో ప్రాధాన్యత గలదని, వన సమారాధన వంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంఘ ఐక్యత, స్నేహభావం, సేవాస్ఫూర్తిని పెంపొందించుకునే



అవకాశం ఇలాంటి వేడుకలతో కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధారా ప్రసాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, పైడి వెంకటేశ్వర్రావు, దారా మల్లికార్జున రావు,మాడా లక్ష్మి నారాయణ, పైడి సాయి,పోసి, ప్రదీప్, వినోద్, సాయిరాం, సురేష్, సతీష్,రవి, వెంకటేశ్వర్రావు, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# వ్యవసాయ సహకార సంఘంలో అవినీతి చీకట్లు

- అవినీతి కార్యదర్శిపై తీవ్ర ఆరోపణలు
- మాజీ కార్యదర్శిపై రూ.4.55 లక్షల నిధుల దుర్వినియోగం ఆరోపణలు
- అధ్యక్షుడు, పాలక మండలి బాధ్యతలో నిర్లక్ష్యం
- ఖాతాల్లో కల్పిత లావాదేవీలు, పరికరాల ఆచూకీ గల్లంతు
- అధ్యక్షుడు, పాలక మండలి నిర్లక్ష్యంపై అధికారుల ప్రశ్నలు



**అశ్వారావుపేట, మహా:** సహకార స్ఫూర్తికి అద్దం పట్టాల్సిన అశ్వారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్)పై అవినీతి ఆరోపణల మబ్బులు కమ్ముకున్నాయి. జిల్లాస్థాయి విచారణలో నిధుల దుర్వినియోగం, ఖాతాల గందరగోళం, కృత్రిమ లావాదేవీల వంటి అంశాలు వెలుగులోకి రావడంతో సహకార వర్గాల్లో కలకలం రేగింది. జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు సీనియర్ ఇన్స్పెక్టర్ (ఫీల్డ్) విచారణ నివేదికను సమర్పించగా, 2020%-%21 నుంచి 2024%-%25 వరకు పి.ఎ.సి.ఎస్ వ్యవహారాలపై వివరణాత్మక ఆడిట్ కొనసాగుతోంది. విచారణ అధికారి అశ్వారావుపేట పి.ఎ.సి.ఎస్ మాజీ కార్యదర్శి మానేపల్లి విజయబాబు అవినీతి, నిర్లక్ష్య ప్రవర్తనకు పాల్పడ్డారని స్పష్టంగా పేర్కొన్నారు.

### తుఫాను కాలంలో విధుల్లో నిర్లక్ష్యం

2023 డిసెంబర్లో మిచాంగ్ తుఫాను సమయంలో వరి సేకరణలో కార్యదర్శి కావాలనే నిర్లక్ష్యం ప్రదర్శించారని నివేదికలు సూచిస్తున్నాయి. చట్టప్రకారం నిర్వహించాల్సిన బాధ్యతలను ఉద్దేశపూర్వకంగా విస్మరించినట్లు అధికారులు పేర్కొన్నారు.

### రూ.4.55 లక్షల దుర్వినియోగం కల్పిత ఖాతాల సృష్టి

నారాయణగిరిగూడెంలోని వైఎస్ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం, కొబ్బరి పెంపకందారుల సంఘం పేర్లతో కల్పిత ఖాతాలు సృష్టించి రూ. 4,55,665 నిధులను దుర్వినియోగం చేసినట్లు నివేదికలో తేలింది. ఎరువుల అమ్మకాల రికార్డులను పరిశీలించగా, సొసైటీకి రావాల్సిన డబ్బును తిరిగి పొందడంలో విఫలమైందేకాక, చట్టపరమైన చర్యలు కూడా తీసుకోలేదని అధికారులు గుర్తించారు.

### ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు

2024 సెప్టెంబరులో రూ.1.45 లక్షలను కార్యదర్శి సస్పెన్స్ ఖాతాగా మార్చి ఖాతాల్లో ఎటువంటి వివరాలు నమోదు చేయకపోవడం విచారణలో తేలింది. అలాగే వరి వ్యాపారం, నిర్వహణ ఖర్చుల పేరిట రూ.4.59 లక్షల వర కు కల్పిత ఖర్చులు చూపినట్లు నివేదిక పేర్కొం ది.

### మార్కెట్ కమిటీ పరికరాలు కూడా ఆచూకీ లేవు

దమ్మపేట మార్కెట్ కమిటీ పి.ఎ.సి.ఎస్ కు సరఫరా చేసిన పరికరాలు, టార్పాలిన్లు, పాడీ క్లీనర్లు, తేమ కొలిచే యంత్రాలు, ఎలక్ట్రిక్ తూకం యంత్రాలు మొదలైనవి ఇప్పటికీ తిరిగి ఇవ్వకపోవడం కూడా రికార్డుల్లో బయటపడింది.

### అధ్యక్షుడు, పాలక మండలి బాధ్యతలో నిర్లక్ష్యం

మాజీ కార్యదర్శి అక్రమాలకు అశ్వారావుపేట పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు మరియు పాలక మండలి నిర్లక్ష్యం కూడా కారణమని విచారణాధికారి తేల్చారు. చట్టబద్ధమైన పర్యవేక్షణలో విఫలమై సంఘానికి భారీ నష్టం వాటిల్లేలా చేశారని నివేదిక స్పష్టం చేసింది.

### విచారణకు సమన్లు

ఈ నేపథ్యంలో పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు మరియు పాలక మండలి సభ్యులను అక్టోబర్ 18న మధ్యాహ్నం 1.30 గంటలకు విచారణకు హాజరుకావాలని, ఆరోపణలపై ఆధారాలతో వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. హాజరు కాని పక్షంలో రికార్డుల ఆధారంగా విచారణ పూర్తవుతుందని అధికారులు హెచ్చరించారు.

### సహకార విలువలకు చెరగని మచ్చ

ఒకప్పుడు రైతుల భరోసా కేంద్రంగా పేరొందిన అశ్వారావుపేట పి.ఎ.సి.ఎస్ ఇప్పుడు అవినీతి ఆరోపణలతో కూరుకుపోవడం బాధాకరం. సహకార విలువలను పునరుద్ధరించాలంటే పారదర్శకత, బాధ్యతాయుతమైన పాలన అవసరమని స్థానిక రైతులు అభిప్రాయపడుతున్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఈనెల 19వ తేదీన నిర్వహించబోయే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ఆవిష్కరించారు. మణుగూరు ప్రజా భవన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మణుగూరు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ జాబ్ మేళాలో హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల నుండి 100కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొననున్నారన్నారు. సుమారు 4,000 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. 10వ తరగతి నుండి పీజీ వరకు చదివిన అభ్యర్థులు, ట్రాన్స్‌జెండర్లు, చెవిటి%-%మూగ దివ్యాంగులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ముందుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళా నవంబర్ 19వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భద్రాద్రి స్టేడియం, పీవీ కాలనీ, మణుగూరులో జరగనుందన్నారు. వివరాల కోసం హెల్ప్‌లైన్ ఫోన్ నంబర్లు: 9640208140, 9032828140 లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సింగరేణి ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్ఓ టు జీఎం బి శ్రీనివాస చారి, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏజీఎం (సేఫ్టీ) డి వెంకట రామారావు, ఏజీఎం (ఐఈడి) సీ హెచ్ రాంబాబు, డీజీఎం (పర్సనల్) ఎస్ రమేష్, డీజీఎం (సివిల్) బి శివప్రసాద్, జనరల్ సెక్రటరీ బి మధు నాయక్, ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీ శ్రీ రాముల అశోక్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎల్ దయాకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం



**ముదిగొండ మహా:** నిండు గర్భిణిని హాస్పిటల్ లకు తరలిస్తుండగా అంబులెన్సులోనే శిశువుకు జన్మనిచ్చింది. ఈ ఘటన ముదిగొండ మండలంలో శనివారం జరిగింది. మండల పరిధి లోని బాణాపురం గ్రామానికి చెందిన అనూష పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు శనివారం సాయం త్రం 4 గంటలకు అంబులెన్సుకు కాల్ చేశారు. అటోలో ఆమెను ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటలకు వెళ్తుండగా మార్గమధ్యంలో న్యూలక్ష్మీపురం రాగానే ఇంతలో 108 అంబులెన్స్ చేరుకుంది. వెంటనే పేషెంట్ కండిషన్ దృష్ట్యా ఖమ్మం హాస్పిటల్ కు తరలించాలని అంబులెన్స్ ఈఎంటీ శ్రీవాణి చెప్పడంతోనే అనూషకు నొప్పులు ఎక్కువయ్యాయి. అప్రమత్తమైన అంబులెన్స్ సిబ్బంది సహాయంతో గర్భిణికి ప్రసవం చేశారు. అనూషకు ఆడబిడ్డ పుట్టింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉండడంతో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ శ్రీవాణి, పైలట్ రామకృష్ణకు గర్భిణి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

## విద్యుత్ అంతరాయం



**తల్లాడ, మహా:** 11kv అంజనాపురం ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా అంజనాపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నధపురం, కొత్త వెంకటగిరి, రామచంద్ర పురం, గాంధీనగర్ తండా గ్రామాలలో విద్యుత్తు వినియోగదారులు అందరి కి ఉదయం సమయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 11:30 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును . కావున వినియోగదారులు అందరు సహకరిచగలరు.

## సీనియర్ పాత్రికేయుడు పెండ్యాలకు ఘనసన్మానం





**జూలూరుపాడు, మహా:** సికింద్రాబాద్ శ్రీపురి కాలనీ కాకా గూడలోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ హెడ్ ఆఫీస్ లో జరిగిన కలం యోధులకు మందారమాల కార్యక్రమంలో జూలూరుపాడు కు చెందిన సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షుడు పెండ్యాల విజయభాస్కర్ ను ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామకృష్ణ, ప్రోగ్రాం కన్వీనర్ స్పాన్సర్ దోసపాటి వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి చేతుల మీదుగా మెమొంటూ, మీడియా రత్న అవార్డు, సర్టిఫికెట్ పాటు, శాలువులతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య కలం యోధులను ఒకే వేదికపై తీసుకువచ్చి ఇంతటి సత్కారం అందజేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ, దోసపాటి వెంకటేశ్వరరావు, సమాచార శాఖ కమిషనర్ అయోధ్య రెడ్డి, వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులకు పెండ్యాల విజయభాస్కర్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**అశ్వాపురం .మహా:** ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఎ.టి.ఎ )సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎ. టి. ఎ అధ్యక్షులు పూనెం వెంకటేశ్వరరావు యల్. పి. యల్.హెచ్.యం హాజరై ఎ.టి.ఎ జెండాను ఎగరవేయడం ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల అనగా నవంబర్ 16 తేదీన జోడేఘాట్ నందు జరిగే ఎ.టి.ఎ రాష్ట్ర మహాసభలకు అశ్వాపురం మండలం నుండి అధిక సంఖ్యలో ఎ. టి. ఎ సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆదేశించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన 5 డిఎ పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి మండలం ఎ. టి.ఎ సభ్యులు కొండయ్య, వెంకటేశ్వరరావు , శ్రీనివాస్, బాలకృష్ణ , బక్కయ్య పాల్గొన్నారు.

## రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం



**ఖమ్మం సిటీ, మహా:** ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విశ్వకర్మ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ డెవలప్మెంట్ సర్వీస్ ఖమ్మం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కార్తిక వన సమారాధన చెరుకూరివారి మామిడి తోటలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విద్యుత్ శాఖ ఖమ్మం ఎస్ ఇ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వేదాస్ అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య , ప్రధాన కార్యదర్శి జయంతి శ్రీనివాస్ , కోశాధికారి సున్నం వెంకట రమేష్ , రాష్ట్ర సంఘం నాయకులు చిట్టోజు రమేష్ తోపాటు సంఘ సభ్యులు వీరభద్రాచారి ని శాలువా కప్పి పుష్పగుచ్చాలతో సన్మానం చేశారు.

# సమస్యలకు కేరాఫ్ నర్సింగ్ కాలేజీ!

- కన్పించని వీధిలైట్లు
- చీకట్లో పరిసర ప్రాంతాలు
- హాస్టల్ భవనం ముందు మురుగుకుంట
- వ్యాపిస్తున్న దోమలు
- విద్యార్థులకు కంటిమీద కునుకు కరువు
- రవాణా నదుపాయం లేక ఇక్కట్లు



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సమస్యలకు నిలయంగా మారింది. ఇక్కడ కళాశాల భవనంతో పాటు విద్యార్థులు ఉండేందుకు హాస్టల్ భవనం కూడా ఉంది. అయితే విద్యార్థులకు అవసరమయ్యే నదుపాయం లేక వారంతా ఇక్కట్లకు గురవుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు రవాణా నదుపాయంలేదు. కళాశాల నుండి విద్యార్థులు ఆటోలో ప్రభుత్వ ప్రధాన అనుపత్రికి వెళ్లాల్సి వస్తుంది. నమయానికి ఆటోలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు బస్సు నదుపాయం కల్పించాల్సి ఉందని పలువురు సూచిస్తున్నారు.

### అధ్వానంగా రహదారి..

కళాశాల భవనం నుండి హాస్టలకు వెళ్లే భవనం మార్గానికి సంబంధించిన రోడ్డు అధ్వానంగా మారింది. కొంత వరకు సిమెంట్ మరికొంత వరకు సాదారణ రహదారి ఉండడం వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మట్టి రహదారి బురదమయంగా మారి గుంటలు ఏర్పడ్డాయి. అధ్వాన రహదారికి మరమ్మత్తులు చేయాల్సి ఉంది. ఇదే హాస్టల్ భవనం ముందు పెద్ద గుంట ఉంది. ఈ గుంటలో వర్షపు నీరు చేరి నీటి కుంటను తలపిస్తోంది. ఈ నీటి కుంటలో దోమలు శుద్ధి చెంది రాత్రి సమయాల్లో దోమలు హాస్టల్ భవనంలోకి రావడంతో పాటు దాడి చేయడం వల్ల విద్యార్థులకు కంటి మీద కునుకు కరువైంది. అంతేకాకుడా దోమల వల్ల విద్యార్థులకు జ్వరాలు వస్తున్నట్లుగా సమాచారం ఉంది. హాస్టల్ భవనం ముందున్న కుంటను పూర్తిగా పూడ్చివేసి ఆరోగ్యానికి అవసరమయ్యే పూలమొక్కలను నాటించాలని విద్యావంతులు సూచిస్తున్నారు.

### కళాశాలకు ప్రహరీ ఏదీ...?

నర్సింగ్ కళాశాలకు ప్రహరి లేదు. ప్రహరీని నిర్మాంచాల్సి ఉంది. ప్రహరి ఉంటే హాస్టలకు కళాశాలకు పూర్తిగా రక్షణంగా ఉంటుంది. రక్షణ గోడలేని ఫలితంగా ఆవరణలోకి పందులు, కుక్కలు, మూగ జీవాలు సంచరిస్తున్న కారణంగా విద్యార్థులకు అసౌకర్యంగా మారింది. అధికారులు స్పందించి కళాశాలకు హాస్టల్ భవనాలకు రక్షణతో కూడిన రహరీని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### వీధిలైట్లు లేక చీకట్లో కళాశాల...

వైద్యవిద్యను అభ్యసించేందుకు మహిళా విద్యార్థులు ఎంతో ఆశక్తి చూపుతున్నారు. వైద్య విద్యను అందిపుచ్చుకొని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అనేక మంది మహిళలు తల్లిదండ్రులను వదులుకొని ఇక్కడకు వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు. అయితే విద్యార్థులకు నరైన నదుపాయాలేక అవస్థలు పడుతున్నారు. రహణా నదుపాయంతో పాటుగా పారిశుధ్యం మెరుగుపర్చడం కళాశాల భవనం ముందు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



### పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలి...

నర్సింగ్ కళాశాలలో విద్యార్థినీలకు పూర్తి స్థాయిలో నదుపాయాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. కళాశాల భవనాల చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని కోరారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్ భవనం ముందున్న మురికికుంటను వెంటనే పూడ్చాలని కోరారు. పేరుకుపోయిన పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని విజ్ఞప్తి చేశారు. రవాణా సదుపాయంలేక విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి నర్సింగ్ కళాశాలకు విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పించాలని కోటా శిశంకర్ డిమాండ్ చేశారు.

## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకూ విస్తృత పోరాటాలు



**ఖమ్మం సిటీ, మహా:** ఎస్టీ జాబితా నుండి వలస లంబాడీలను తొలగించడమే లక్ష్యంగా విస్తృత ఉద్యమాలు నిర్వహించనున్నట్లు ఆదివాసి 9 తెగల కార్యచరణ సమితి చైర్మన్ చుంచు రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం బల్లేపల్లి లోని జేఏసీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేంతవరకు జేఏసీ జెండా, ఎజెండా ఒకటేనన్నారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 15న చలో అచ్చంపేట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెంచు తెగల సహకారంతో ర్యాలీ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఈ నెల 23న మహబూబాబాద్ జిల్లా గుంజేడులో, 30న ఇల్లందు బొగ్గుట్టలో, డిసెంబర్ 4న చిరుమళ్ళలో విస్తృత సన్నాహక సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9న ఆసిఫాబాదులో జరిగే బహిరంగ సభకు రాజకీయాలకతీతంగా ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... మైదాన ప్రాంత సమాజాన్ని పక్కదోవ పట్టించేందుకు పలువురు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. లంబాడీల కుట్రలను తిప్పికొడతామన్నారు. అనంతరం చలో అచ్చంపేట, బొగ్గుట్ట, చిరుమళ్ళ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

# కంది... భోజనాలు అదిరాయయ్యా

## కంది సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే పాయం కితాబు




**పినపాక, మహా:** కంది... భోజనాలు అదిరాయయ్యా అని కంది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంది సుబ్బారెడ్డి ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కితాబిచ్చారు. మండల పరిధిలోని ఏడుళ్ళ బయ్యారం లో నిర్వహిస్తున్న 69వ అండర్ 17 బాల,బాలికల కబడ్డీ పోటీలు గత రెండు రోజులు జరుగుతున్న విషయం పాఠకులకు విధితమే. కబడ్డీ క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులకు కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుంది. ఈ క్రీడలను ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై వీక్షించారు. అనంతరం క్రీడాకారులకు అందుతున్న భోజనాల విషయమై వారిని అడిగి తెలుసుకోని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం క్రీడాకారులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.... సుదూర ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులకు రుచికరమైన పరిశుభ్రమైన భోజనం అందిస్తున్న కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. కంది... భోజనాలు అదిరాయయ్యా అని



కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా మహా కంది సుబ్బారెడ్డి ని పలకరించగా... తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. దేవుడు కల్పించిన మహా భాగ్యంగా భావిస్తామని... ప్రజలకు సేవ చేయడంలో కంది చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని కంది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంది సుబ్బారెడ్డి మహా కు తెలిపారు.

# రెండో రోజు జోరుగా కబడ్డీ పోరు

**మహా,పినపాక:** మండల పరిధి ఏడుళ్ళ బయ్యారం లో నిర్వహిస్తున్న 69 వ అండర్ 17 బాల బాలికల కబడ్డీ క్రీడలు ఆదివారం రెండో రోజు కు చేరుకున్నాయి. ఈ క్రీడలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ఈ క్రీడల నిర్వహణ రాష్ట్రానికే కాకుండా దేశానికి సైతం ఆదర్శంగా నిలవాలని అన్నారు.



అనంతరం క్రీడాకారులను వసతి, భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించడమే కాకుండా విద్యార్థులలో కలిసి భోజనం చేశారు. అనంతరం పీడీలను, ఎంపీ ఓ వెంకటేశ్వరరావును అడిగి ఇక్కడ ఏర్పాట్లు వివరాలను తెలుసుకున్నారు. ఎంపీడీ వెంకటేశ్వరరావును, బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ వెంకటేశ్వర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంఈఓ నాగయ్య, స్పోర్ట్స్ సెక్రటరీ నరేష్, ఎస్ఐ సురేష్, పిడి వీరన్న, పూర్వ విద్యార్థులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ధర్నా



**కారేపల్లి, మహా:** సింగరేణి సోలార్ ప్లాంట్ ఎదుట అవుట్ సోర్సింగ్ కార్మికులు ఆదివారం ధర్నా చేశారు. సింగరేణి కాలరీస్ ప్రభావిత ప్రాంతాలకు చెందిన యువకులను అవుట్ సోర్సింగ్ఏజన్సీ ద్వారా 25 మందిని సోలార్ ప్లాంట్లో పనులు చేయించుకున్న యాజమాన్యం తర్వాత ఆకారణంగా తొలగించారు. దీనిపై సింగరేణి యాజమాన్యం, సోలార్ ప్లాంట్ నిర్వాహణ సంస్థలు స్పందించక పోవటంతో కార్మికులు సోలార్ ప్లాంట్ ప్రధాన గేటు ముందు ధర్నాకు దిగారు. సోలార్ ప్లాంట్లో సహాయకులు, సెక్యూరిటీ గార్డు లుగా 70 మంది కార్మికులు అవసరం ఉన్నా కేవలం 30 మందితో పనులు చేయిస్తూ మిగతా వారిని విధులకు రావద్దని చెప్పటంతో వారు అందోళన బాటపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోడ రవి, ఇస్లావత్ శంకర్, లాకావత్ రాజేష్, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు భూక్యా శివనాయక్, కార్మికులు శ్యాంబాబు, ప్రేమ్ సింగ్, సంజీవ్ కుమార్, రాజ్ కుమార్, బాలు, శంకర్ పాల్గొన్నారు.

## అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న పాలకులు



**కారేపల్లి, మహా:** ప్రజలిచ్చిన అధికారాన్ని కేంద్ర, రాష్ట్ర పాలకులు దుర్వినియోగం చేస్తున్నారని సీపీఐ (ఎం) సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెంలో సీపీఐ(ఎం) నాయకులు అమరజీవి వినోదరావు రవికుమార్ 29 వర్ధంతి ఆదివారం జరిగింది. ఈసందర్భంగా వల్లభోయిన కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో కే.నరేంద్ర మాట్లాడుతూ గద్దెనెక్కటానికి హామీలు ఇచ్చి వాటిని అమలు జరపకుండా ఇంకా ప్రజలను మభ్యపుచ్చాలని చూస్తున్నారన్నారు. ప్రపంచంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎర్రజెండా ప్రత్యామ్నాయం చూపుతుందన్నారు. ప్రపంచంలో అమెరికా అధిపత్యం కోసం దేశాల మధ్య యుద్ధం, టారీఫ్ల యుద్ధం నడిపిస్తుందన్నారు. ట్రంప్ బెదిరింపులకు తలగ్గక సోషలిస్టు దేశాలు అభివృద్ధి వైపు దూసుకపోతున్నాయన్నారు. ఈ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, నాయకులు రాచబంటి పుల్లయ్య, ఎర్రిపోతు భద్రయ్య, మన్నెం బ్రహ్మయ్య, పోతురాజు చంద్రరావు పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం పేరుపల్లిలో ఆదివారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యం లో అమరవీరుల వర్ధంతిని ఆది వారం జరిపారు. అమరులైన పెద్ద బోయిన వెంకటేశ్వర్లు, బైరుమళ్ల లక్ష్మయ్య స్థూపాల వద్ద పార్టీ పతాకాలను ఎగరవేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఎన్డీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ మాట్లాడుతూప్రజల ప్రాధమిక హక్కుల కోసం, కూలి రేట్లు, వడ్డీ నాగుల దోపిడీ, వెట్టి చాకిరి, పటేల్ పట్వారి ల దోపిడీ వ్యతిరేకంగా అమరుల ఆధ్వర్యంలో పోరాటాలు జరిగి పేదలు హక్కులుసాధించుకున్నారన్నారు. అమరులు స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు పేదలు సన్నద్ధం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, వై జానకి, అలెం గురవయ్య, చంద్రయ్య, సుగుణ, రాంబాబు, ధనసరి గురవయ్య, గద్ద వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాలల రణభేరి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ..



**మణుగూరు, మహా:** నవంబర్ 23న జరగబోయే చలో హైదరాబాద్ మాలల రణభేరి మహాసభ పోస్టర్‌ను ఆదివారం మణుగూరు మాల మహానాడు అధ్యక్షుడు వేర్పుల నరేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాలలో వెనుకబాటుకు గురైన కుటుంబాలకు విద్యా, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఎంపిరికల్ డేటా సేకరణకు సూచనలు ఇచ్చిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ సూచనలను పట్టించుకోకుండా తక్షణమే కులాల వారీగా వర్గీకరణ చేసి, మాలలతో పాటు మరో 25 అనుబంధ కులాలను గ్రూప్–3గా ఉంచి కేవలం 5 శాతం రిజర్వేషన్లకే పరిమితం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2008లో జస్టిస్ ఉషా మెహర కమిషన్ తన నివేదికలో ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆ నివేదికను పట్టించుకోలేదని విమర్శించారు.

# కాంగ్రెస్ పార్టీలో పలు కుటుంబాలు చేరిక



**పినపాక,మహా:** అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పినపాక మండలం జానంపేట గ్రామంలో ఆయన పర్యటించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ అప్పులకు వడ్డీ కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వని గ్రామం అంటూ తెలంగాణలో లేదన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు. ఆనాటి నెహ్రూ ప్రభుత్వం నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ ,బీసీల సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేసే వారమన్నారు. కానీ బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు డ్రామాలు ఆడుతున్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించామని తెలిపారు. కావాలని కోర్టుకు వెళ్లి బీసీలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదించాలన్నారు. అనంతరం జానంపేట ఎస్సీ కాలనీ నుండి 40 కుటుంబాలు ఎమ్మెల్యే పాయం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ కొండంత అండగా ఉంటుందని తెలిపారు. దళిత కాలనీలో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ధన ప్రవాహంతో గత బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో పాలు పోక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ప్రతిపక్షాల నోరుమూయించాలన్నారు. అనంతరం జానంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఇల్లు రాని ప్రతి పేదవాడికి ,అర్హుడికి ఇల్లులు రెండో విడతలో కేటా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు బోడ రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోజ్, మాజీ ఎంపీటీసీ హరీష్, కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, రాజేష్, చందర్రావు, లక్ష్మణ్, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పోకల కేశవులు, సుంకరి , కేత ప్రసాదు, స్వతంత్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కొడుకు వైద్యం కొరకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న తండ్రి

## మహా వార్తా పత్రిక కథనానికి అపూర్వ స్పందన

### మహా పత్రికకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు


మహా
కొడుకు వైద్యం కొరకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న తండ్రి
హైదరాబాదులో చికిత్స పొందుతున్న తనయుడు


**జూలూరుపాడు, మహా:** మండల పరిధి కాకర్ల గ్రామానికి చెందిన సొబ్బని సూర్యం తన కుమారుడు సొబ్బని ఎంకన్న శాస్త్ర చికిత్స కోసం తన ఆర్థిక పరిస్థితిని తెలియపరుస్తూ, దయానియ పరిస్థితిలో తన కుమారుడి వైద్య ఖర్చులకు దయాహృదయులు ఆర్థిక సహాయాన్ని అందించాలని మహా దినపత్రిక ముఖంగా వేడుకున్న విషయం మనందరికీ విధితమే. మహా పత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి అపూర్వ స్పందన లభించింది. ఆదివారం సాయంత్రం వరకు పెద్ద మనసుతో గ్రామస్తులు, వెంకన్న స్నేహితులతో పాటు, ఇతరులు సుమారు 80,000 రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు ముందుకొచ్చినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు. దయానియా పరిస్థితిలో వార్తా కథనం ద్వారా తమ కుటుంబానికి అండగా నిలిచిన మహా దినపత్రికకు, కష్టకాలంలో తమకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దాతలందరికీ పేరుపేరునా బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మా పరిస్థితిని అర్థం చేసుకొని దయా హృదయంతో మాకు ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు ముందుకు రావాలని వెంకన్న కుటుంబ సభ్యులు మండల ప్రజలను చేతులు జోడించి బాధాతప్త హృదయంతో వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయాన్ని అందజేయదలచిన వారు 9490517657 ఫోన్ నెంబర్ కు గూగుల్ పే, లేదా ఫోన్ పే ద్వారా సహాయాన్ని అందించాలని కోరారు.

# సన్న బియ్యం చేతి సంచులు పంపిణీ



**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని జూలూరుపాడు, నర్సా పురం, చింతలతండా గ్రామాల ప్రభుత్వ చౌక దుకాణాల పరిధి లోని రేషన్ లబ్ధిదారులకు ప్రభు త్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం చేతి సంచులను ఆదివారం పంపిణీ చేశారు. చింతలతండా గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ రాములు లబ్ధిదారులకు పంపిణీ చేయగా, జూలూరుపాడు, నర్సాపురం గ్రామాలలో ఆయా షాప్ డీలర్లు పంపిణీ చేశారు. వారు పంపిణీ చేసిన చేతి సంచులపై మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఫోటోతో కూడిన 6 గ్యారంటీలకు సంబంధించిన లోగో తో పాటు, అందరికీ సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అనే నినాదం ముద్రించడం జరిగింది.

# మత్తు రహిత సమాజ నిర్మాణానికి కృషి



**నేలకొండపల్లి, మహా:** సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండలం లోని గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రభాకర్ డ్రగ్స్ రహిత సమాజ లక్ష్యంగా ప్రజలలో చైతన్యం నింపేందుకు బైక్ యాత్ర ను చేపడుతున్నారు. ఖమ్మం, వరంగల్, భధాద్రి కొత్తగూడెం, మహుబూబాబాద్, వరంగల్, సిద్ధిపేట, సూర్యాపేట, జనగాం . కరీంనగర్, సిరిసిల్ల తదితర జిల్లాలో యాత్ర పూర్తి చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం కు చేరుకుంది. ప్రధాన సెంటర్ లో జరిగిన అవగాహాన సదస్సులో ఆయన మాట్లాడారు....మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాచకొండ ప్రభాకర్ కోరారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత తప్పుడు మార్గాల ద్వారా మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వనాల సందడి...!



**నేలకొండపల్లి, మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం వనాలలో సందడి నెల కొంది. బోదులబండ గ్రామంలో వన భోజనాల కార్యక్రమం ను అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డప్పు, వాయిద్యాలతో, ఉరేగింపు ప్రదర్శనలు, నృత్యాలతో జాతరగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం లో మామిడి తోటలో అయ్య ప్ప మాలధారణ గురుస్వామి దేవరశెట్టి వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తుల వనసమారాధాన కార్యక్రమం ను నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ఆటా, పాటలతో సందడి చేశారు. ఉసిరి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ మన్నె రవి, చిదుముల జాన్రెడ్డి, బీమాల గోపి, షరాబు పవన్, కాసాని లింగయ్య, ఉపేందర్. మేట్టేల నరేష్ పాల్గొన్నారు.

## యోగాసనలో మణుగూరు విద్యార్థుల ప్రతిభ..

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**మణుగూరు, మహా :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి యోగాసన పోటీలలో మణుగూరు ఎంజేపీటీ గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈ పోటీలు మణుగూరు ఎన్ఎస్ కెనాల్ పాఠశాలలో నిర్వహించగా, విద్యార్థులు పలు విభాగాలలో తమ ప్రతిభను చాటుకున్నారు.

**14 ఏళ్ల లోపు వయో విభాగంలో..**

సంప్రదాయ యోగాసన విభాగంలో ఆత్మకూరి సాత్విక్, లయబద్ధ జంట యోగాసన విభాగంలో కొత్తపల్లి కౌశిక్, పయలి శివకుమార్. కళాత్మక యోగాసన జంట, వ్యక్తిగత విభాగంలో జి తరుణ్, ఏ భరత్, వల్లేపూ వంశీ అద్భుత ప్రతిభ కనబరిచారు. 17 ఏళ్ల లోపు వయో విభాగంలో.. ఏ సాకేత్, ఏ భవన్, జి శ్రీరామ్, బి రామ్‌చరణ్ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 15వ తేదీన కరీంనగర్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో వారు పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం రజిని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్‌సిఓ సిహెచ్ రాంబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు ముంజాల సురేష్, వ్యాయామ నిర్వాహకుడు వెంకట్రావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు.

# రాయల రవన్న సేవలు చిరస్మరణీయం



**తిరుమలాయపాలెం,మహా:** మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి, ఆదివారం సీపీఐఎంఎల్ న్యూ డేమోక్రసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మోటార్ సైకిళ్లతో గ్రామంలో బైక్ ర్యాలీ తీశారు. అనంతరం రవన్న విగ్రహం వద్దకు చేరుకొని, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ..రవన్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.